విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 23 సెప్టెంబరు 2025 8 పేజీలు

- అక్టోబర్ 1 నుంచి ఫ్యాక్టరీల్లో మూసివేత
- క్వారీల నుంచి ముడి రాయి కొనుగోలు నిలుపుదల,
- టెన్నేజి విధివిధానాలు తెలియకుండానే ఎం.ఎం.ఆర్. కంపెనీకి ఎలా అప్పగిస్తారు.
- రాయితీల విడుదల తెలియజేయాలి
- ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే ఇబ్బందులు తప్పవని యాజమానుల ఆందోళన
- పరిశ్రమల మనుగడకే ముప్పు అంటూ హెచ్చరిక
- ఫ్యాక్టరీ యజమానులు, కార్మికులు రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన
- గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానుల భారీ మీటింగ్

గ్రానైట్ పరిశ్రమల మనుగడ ప్రశ్నార్థకమేనా?

విశాలాంధ్ర- చీమకుర్తి : ప్రకాశం జిల్లాలో గ్రానైట్ పరిశ్రమలకు పేరుగాంచిన చీమకుర్తి పట్టణంలోని గ్రానైట్ పరిశ్రమలు ఇబ్బందుల్లో పడ్డాయి. గ్రానైట్ పరిశ్రమలు ప్రస్తుతం నడుస్తున్న స్లాబ్ సిస్టం రద్దుచేసి టన్నేజ్ సిస్టాన్ని ప్రవేశ పెడుతూ వీటిని ప్రవేట్ సంస్థ అయిన ఎం.ఎం.ఆర్.గ్రూపుకు ఇస్తామని ఈనెల 25 నుంచి అమలు జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రస్తుతం ప్రవేశపెట్టబోతున్న టన్నేజ్ సిస్టానికి ఎటువంటి విధివిధానాలు రూపొందించలేదని, ప్రభుత్వాధికారులకే టన్నేజ్ సిస్టం యొక్క విధివిధానాలు ఇంకా తెలియవని గ్రానైట్ పరిశ్రమల యజమానులు వాపోతున్నారు. ప్రస్తుతం గ్రానైట్ యజమానులు భయాందోళనలు, అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రానైట్ పరిశ్రమ కరోనాకు ముందు మంచి లాభాలతో కలకలాడుతుంటే కరోనా తర్వాత పరిశ్రమ కుదేలు అయిందని. అప్పటినుండి పరిశ్రమ యజమానులు కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారు. కొన్ని ఫ్యాక్టరీలు ఆదాయం లేక సగం మంది పర్కర్లని మిగతా 2లో ...

బీచ్ ఫెస్టివల్ రద్దు

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ నెల 26,27,28 తేదీల్లో బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరంలో జరగాల్సిన బీచ్ ఫెస్టివల్‌ను రద్దు చేస్తున్నట్లు జిల్లా పర్యాటకశాఖ అధికారి నాగిరెడ్డి తెలిపారు. వాతావరణం అనుకూలించకపోవటంలో బీచ్ ఫెస్టివల్‌ను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సీఎం చంద్రబాబు 27వ తేదీన హాజరుకావాల్సి ఉండగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో భారీ వర్షాల సూచనలతో వాయిదా వేస్తూ నిర్ణయాన్ని తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు విషయాన్ని గమనించాలని సూచించారు.

– విశాలాంధ్ర, బాపట్ల :

టాప్-3లో ఉండాలి

- అభివృద్ధిలో బాపట్ల జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపాలి
- కలెక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్ 3లో ఉండేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం రేపల్లె రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ యన్.రామలక్ష్మి, డిఎస్పీ ఏ.శ్రీనివాస్ రావ్‌తో కలసి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో బాపట్ల జిల్లా టాప్ 3లో ఉండేలా అధికారులు అందరు పనిచేయాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోను, డివిజన్, మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని, పిజిఆర్ఎస్‌లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు జిల్లా అధికారులు,మండల అధికారులు సమస్యల అర్జీలపై తీసుకున్న చర్యలకు సంబంధించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా పై ప్రతి శాఖ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు అన్ని ఫైల్స్ ఈ-ఆఫీసు ద్వారానే జిల్లా కలెక్టర్‌కు పంపించాలని ఆదేశించారు. జిల్లా భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని,జిల్లా అధికారు,మండల స్థాయి అధికారులు అందరు సమన్వయము చేసుకొని జిల్లాలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా,ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి అక్కడ పరిస్థితులు పరిశీలించుకొని అధికారులు అందరు వరదలు ఎదుర్కొవడానికి సిద్ధంగావుండలన్నారు. బోట్స్, గజ ఇతగాలు, వైద్యసిబ్బంది, అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వరదల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు పనిచేయాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో నేరాల నివారణపై విస్తృతంగా ప్రచారం
- అపరిచిత వీడియో కాల్స్‌కు స్పందించొద్దు
- జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ జిల్లా ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయడమే లక్ష్యంగా సైబర్ నేరాల పై ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రచార పోస్టర్లు, కరపత్రాలను సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ (ఆన్లైన్ వీడియో కాల్‌లో అరెస్ట్) అనేది లేదని, డిజిటల్ అరెస్ట్ పేరిట సైబర్ నేరగాళ్లు చేసే వీడియో కాల్స్‌కు స్పందించవద్దని తెలిపారు. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి మిగతా 2లో ...

కలెక్టర్, ఎస్పీలను కలిసిన ఏపీయూడబ్ల్యూజే బృందం

2లో

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

3లో

కలెక్టర్, ఎస్పీలను కలిసిన ఏపీయూడబ్ల్యూజే బృందం

విశాలాంధ్ర -ఒంగోలు : ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పి.రాజబాబు, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు లను సోమవారం ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్లూజే) ఆధ్వర్యంలో జిల్లా యూనియన్ ప్రతినిధి బృందం నేడు మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ లను ను కలసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఏ. సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్ వి. రమణ, కార్యదర్శి డి. కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకట రావు, ఉపాధ్యక్షులు ఎస్ కె. భాష, ఎస్ కె ఇఫ్తేకర్ భాష, ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె హనీఫ్, కోశాధికారి దారివేముల బాబి,99 టివి జిల్లా స్టాఫర్ రంగారావు, సి వి ఆర్ స్టాఫర్ పట్నం శ్రీనివాసులు,6టీవీ. స్టాఫర్ పి.నాగు రాజ తదితరులు వున్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

చెందుతుందో, సైబర్ నేరాలు కూడా అంతే వేగంతో పెరుగుతున్నాయని స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగి, ఇంటర్నెట్ ప్రతి ఇంట్లోకి ప్రవేశించడంతో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని, ఆ మోసాలకు బలికాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల చీరాలలో ఒక విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయభ్రాంతులకు గురిచేసి అతని వద్ద నుండి సుమారు రూ 1.10 కోట్ల నగదును సైబర్ నేరగాళ్లు దోచుకున్నారన్నారు. విద్యావంతులు సైతం సైబర్ నేరాల బారిన పడుతుండడం మనం చూస్తున్నామన్నారు.డిజిటల్ అరెస్ట్, పీఎం కిసాన్ యాప్ ఏపీకే ఫైల్స్ మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, నకిలీ లోన్ యాప్స్, పార్ట్ టైం జాబ్స్, నకిలీ వెబ్సైట్లు, బ్యాంకింగ్, ఈ కామర్స్, సోషల్ మీడియా వంటి పలు రకాల మోసాలకు సైబర్ నేరగాళ్లు పాల్పడుతూ బాధితుల వద్ద నుంచి నగదు కొల్లగొడుతున్నారన్నారు. పోలీసులు, సీబీఐ, ఈడీ, టెలికాం శాఖ, కస్టమ్స్ లేదా ఇంటర్‌నేషనల్ కొరియర్ సంస్థల పేరుతో వాట్సాప్ వీడియో కాల్ చేసి "మీరు విచారణలో ఉన్నారు" అని చెప్పి, వీడియో ఆఫ్ చేయకుండా నిర్బంధిస్తారు. ఆ సమయంలో మీ బ్యాంక్ ఖాతాలు, వ్యక్తిగత వివరాలు అడిగి, డబ్బులు బలవంతంగా బదిలీ చేయిస్తారు. ఈ మోసాలకు ఉన్నత విద్యావంతులు సైతం బలయ్యారన్నారు.గతంలో చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేటపాలెం గ్రామంలో నివాసముండే విశ్రాంతి ఉద్యోగిని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్లు భయభ్రాంతులకు గురిచేసి అతడి నుండి సుమారు 74 లక్షల రూపాయల నగదును సైబర్ నేరగాళ్ల ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. ఆ కేసును బాపట్ల జిల్లా పోలీసులు విజయవంతంగా చేదించి ఇతర రాష్ట్రాలలో ఉన్న ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం

ఇరువురు మృతి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని పుల్లారెడ్డి పాలెంకు చెందిన బొడ్డు వెంకటేశ్వర్లు మరియు వెంకటాయపాలెం గ్రామానికి చెందిన చొప్పర శీను అనే ఇద్దరు మోటార్ సైకిల్ పై టంగుటూరు వైపు నుండి ఒంగోలు వైపు వెళుతూ ఉండగా తూర్పునాయుడుపాలెం గ్రామంలోని ఫ్లైఓవర్ దిగే క్రమంలో వారి వెనక నుండి వస్తున్న లారీ గుద్దటం వలన వారి ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే రోడ్డు ప్రమాదం సమాచారం అందుకున్న సింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య టంగుటూరు ఎస్ఐ వి. నాగమల్లేశ్వరరావులు సంఘటన స్థలానికి చేరుకొని వెను వెంటనే అంబులెన్స్ ద్వారా ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కి పంపించారు. హాస్పటల్లో చికిత్స తీసుకుంటూ బొడ్డు వెంకటేశ్వర్లు మరియు చొప్పర శ్రీనులు మృతి చెందారు.

డిప్యూటీ సీఎంను కలిసిన బాలినేని

విశాలాంధ్ర- ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో డిప్యూటీ సీఎం ఛాంబర్ లో జనసేన పార్టీ అధ్యక్షులు మరియు డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ ని మాజీ మంత్రివర్యులు మరియు జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాస రెడ్డి వారి తనయుడు బాలినేని ప్రణీత్ రెడ్డి కలిశారు. ప్రకాశం జిల్లాలో రాజకీయాల గురించి రాష్ట్ర రాజకీయాల గురించి పవన్ కళ్యాణ్ బాలినేని శ్రీనివాస్ రెడ్డి చర్చించారు. త్వరలో పవన్ కళ్యాణ్ బాలినేని ఉన్నతమైన స్థానంలో ఉంచుతారని తెలిపారు.

ప్రశ్నార్థకమేనా?

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే ఉంచి పరిశ్రమలను రన్ చేస్తున్నాయని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 50 శాతం సీనరేజ్ సిఫ్టానికి సగం ఫ్యాక్టరీలు రన్ అవుతున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విధానాలు మారటం ఆ విధానాల్ని అవగాహన చేసుకునే సరికి మళ్ళీ ప్రభుత్వాలు మారిపోవడం వలన గ్రానైట్ యజమానులు అయోమయానికి గురి అవుతున్నారు. ఊ సమస్యలపై ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించుకున్న ప్రభుత్వం పట్టించుకోకపోగా టన్నేజ్ సిస్టం ప్రవేశపెట్టి ఎం.ఎం.ఆర్ గ్రూప్‌కి ప్రైవేటు పరం చేయటం యజమానులు జీర్ణించుకో లేకపోతున్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి సీనరేజి సిస్టం వలన ఫ్యాక్టరీలు కొన్ని మూతపడటమే కాక,రన్నింగ్ లో ఉన్న ఫ్యాక్టరీలు ప్రతి నెల 27 వేల రూపాయల్ని కట్టలేక సతమతమవుతున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరన్నరైన గత ప్రభుత్వం లాగా సీనరేజ్ వేయటమే కాకుండా ప్రస్తుతం ఎంఎంఆర్ గ్రూప్ అప్పగించటం దురదృష్టకరమని యజమానులు వాపోతున్నారు. గతంలో ఈ టన్నేజ్ సిస్టం వలన తాడిపత్రి, చిత్తూరు తదితర ప్రాంతాల్లోని పరిశ్రమలు మూతపడ్డాయని, టన్నేజ్ సిస్టం వలన ఎలా ఉంటుందో తెలియక, విధివిధానాలు ఇప్పటికీ బైటికి రాకపోవడం వలన ఇంకా పరిశ్రమలు మూతపడతా యేమోనని యజమానులు బెంగతో ఉన్నారు. ప్రభుత్వాలు గ్రానైట్ పరిశ్రమలను ఆదాయ వనరులుగా చూస్తున్నాయే కాని, వాటి మీద ఆధారపడి బతికేటువంటి లక్షలాది కార్మికుల యొక్క కుటుంబాలు వీధిని పడతాయని ఆలోచించట్లేదని యజమానులు అంటున్నారు. రామతీర్థ ప్రాంతంలో సుమారు 42 ఫ్యాక్టరీల వరకు ఉన్నాయని ఈ ఫ్యాక్టరీకి కావలసిన క్వాలిటీ రాళ్లు అందట్లేదని కొన్ని గ్రానైట్ పరిశ్రమలు చాలా లోతుకు వెళ్లడంతో మంచి క్వాలిటీ ముడి బండి అందట్లేదని, వీటితో కొన్ని ఫ్యాక్టరీలు ఒక షిఫ్ట్ మాత్రమే పని చేస్తున్నాయని అది రాత్రి షిఫ్ట్ అంతా కూడా లేకపోవడంతో చాలామంది కార్మికులను తగ్గించాల్సి వస్తుందని తెలిపారు. ఈ గందరగోళ పరిస్థితుల్లో ఫ్యాక్టరీ యజమానులు ఈఎంఐ కట్టలేక మరియు కార్మికులకు జీతాలు ఇవ్వలేక సతమతమవుతున్న సందర్భంలో ప్రభుత్వం ఈ టన్నేజ్ వ్యవస్థను తీసుకొచ్చి ఇంకా మరింత గందరగోళంలోకి నెట్టిందని ఫ్యాక్టరీలో యజమానులు వాపోతున్నారు. గత ప్రభుత్వంలో రావలసినటువంటి రాయితీలను ఇచ్చేసి ఈ టెన్నేజ్ సిస్టం గురించి ఆలోచిస్తే బాగుంటుందని పరిశ్రమల యజమానులు చెప్తున్నారు. ఇందులో భాగంగా గ్రానైట్ ఫ్యాక్టరీల గోడు వినబడదా అంటూ గ్రానైట్ పరిశ్రమల యజమానులు శనివారం పెద్ద ఎత్తున రామతీర్థంలో సమావేశమయ్యారు.గ్రోత్ సెంటర్ నుంచి మరియు రామతీర్థం నుంచి యజమానులు అందరూ రామతీర్థంలో పోగై వీటిపై చర్చించడం జరిగింది. రామతీర్థంలో గ్రానైట్ జమానులు,బయ్యర్లు తో భారీ మీటింగును ఏర్పాటు చేసి ప్రభుత్వ అనుసరిస్తున్న ఈ టెన్నేజ్ సిస్టన్ని దానికి, అనుబంధంగా రూపొందించే, విధివిధానాలు తెలియకుండానే ఎం.ఎం.ఆర్. గ్రూప్‌కి ఇవ్వడం బాధాకరమని చర్చించడం జరిగింది. ఈనెల 25 నుంచి సీనరేజ్, స్లాబ్ సిస్టం ను రద్దుచేసి టెన్నేజ్ సిస్టం ఏర్పాటు చేస్తూ, ఎంఎంఆర్ గ్రూప్‌కి అప్పగించడం ఫ్యాక్టరీ యజమానుల్లో తీవ్ర గందరగోళానికి,ఆందోళనకి గురిచేస్తుంది. ప్రస్తుతం టెన్నేజ్ వ్యవస్థకు సంబంధించి ఎటువంటి విధివిధానాలు గాని లేవని,ఫ్యాక్టరీ యజమానులకు అవగాహన కల్పించలేదని అయినప్పటికీ రేపు 25వ తారీకు నుంచి ఎంఎంఆర్ గ్రూపుకి ఈ వ్యవస్థను అప్పగించటం తీవ్ర బాధాకరమని యూనియన్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య అన్నారు. అంతేకాకుండా గ్రోత్ సెంటర్ గుండ్లపల్లి కి చెందిన మరియు ఒంగోలు ప్రాంతానికి చెందిన గ్రానైట్ యజమానులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి తమ పరిస్థితులపై ఆందోళన చెందుతూ ఎన్నో అర్జీలు ఇచ్చామని అయినప్పటికీ ప్రభుత్వంలో కదలిక ఏమాత్రం లేకపోగా, పరిశ్రమలు గోడు వినబడదా? యజమానులు అంటున్నారు. ఈ గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడిన వేల కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని, గ్రానైట్ యజమానులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, ప్రైవేటు సంస్థకు ఇవ్వడం వలన తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వస్తుందని అంటున్నారు. ఈ టెన్నేజి సిస్టమును ప్రభుత్వ పెద్దలు పునరాలోచన చేయాలని యజమానులు కోరుతున్నారు. గ్రానైట్ పరిశ్రమ టెన్నేజ్ సిస్టంను వాటి యొక్క విధివిధానాలను మాకు సెప్టెంబర్ నెల 30 వ తేదీ లోపల తెలియజేయాలని లేకున్నచో మేము అక్టోబర్ 1 నుంచి సమ్మెకు దిగవలసి వస్తుందని యజమానుల సంఘం హెచ్చరించింది.అలాగే ఫ్యాక్టరీ నుంచి కొనే ముడి రాయిని నిలుపుదల చేసుకుంటామని ఇప్పటివరకు కట్టే సీనరీజను ఇక కట్టబోమని, ఫ్యాక్టరీ యజమాను సంఘం నాయకులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యజమాను సంఘం నాయకులు కాట్రగడ్డ రమణయ్య,లగడపాటి శ్రీను, మస్తాన్, మలినేని వెంకటేశ్వర్లు, మలినేని సుబ్బారావు, తాళ్ల రవి, రత్నాకర్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన రియాజ్, రవిశంకర్



విశాలాంధ్ర -ఒంగోలు : జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుని ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ అలసత్వం తెలియజేసేలా 'రణభేరి'

విశాలాంధ్ర - గిద్దలూరు : 15 నెలలుగా ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్ల అలసత్వం వివరిస్తుందని యుటిఎఫ్ గిద్దలూరు అధ్యక్షుడు మఠ్రి పిచ్చయ్య విమర్శించారు. గిద్దలూరులోని యుటిఎఫ్ కార్యాలయంలో రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ ఈనెల 25న గుంటూరులోని విజ్ఞాన మందిరంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ రణభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సీపీఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కొండేపి : సిపిఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కొండపి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఆర్ లక్ష్మి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ మహాసభలు చత్తీస్గడ్‌లో 21 నుండి 25 వరకు జరుగుతున్న సందర్భంగా కొండేపి సిపిఐ కార్యాలయం వద్ద ఆదివారం సిపిఐ జెండాను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఆర్ లక్ష్మితో పాటు మహిళా సంఘం సభ్యులు కోటేశ్వరమ్మ, గోవిందమ్మ ,విద్యార్థి సంఘం సభ్యురాలు మనీషా, ఏఐటియుసి సభ్యులు డి.సుబ్బారావు, కే రోశయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బ్యార్నీని ఢీకొట్టిన లారీ

విశాలాంధ్ర - కంభం : కంభం మండలం జంగం గుంట్ల గ్రామసమీపంలోని అమరావతి -అనంతపూర్ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నిద్ర మత్తులో ఉన్న డ్రైవర్ అదుపుతప్పి పొగాకు బ్యార్నీకి గుద్దిన సంఘటనలో డ్రైవర్, క్లీనర్‌కు త్రీవంగా గాయాలయాయి. లారీ బ్యార్నీకి గుద్దటంతో లారీ ముందు భాగంతో పాటుగా లారీ డ్రైవర్ మహేంద్ర, క్లీనర్ బాలు క్యాబిన్‌లో చిక్కుకున్నారు. గ్రామస్తులు అతికష్టంమీద రెండు గంటల పాటు శ్రమించి వారిని బయటికి తీశారు. చికిత్స కోసం కంభం ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

టిప్పర్ కింద పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : టిప్పర్ కింద పడి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని గొట్లగట్టులో సోమవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ మహమూద్ అందించిన వివరాలు మేరకు గొట్లగట్టు గ్రామంలో నంద్యాల ఒంగోలు ప్రధాన్ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే రోడ్డునూ సిమెంట్ రోడ్డు పోసే పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో గొట్లగట్టు గ్రామానికి చెందిన పొదిలి శ్రీనివాసులు 29 మోటార్ సైకిల్ పై బస్టాండ్ కు వస్తున్న క్రమంలో టిప్పర్ ఢీకొట్టడంతో ట్రిప్పర్ వెనక చక్రాలు కిందపడి తల నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందాడు .మృతుడు శ్రీనివాసులకి భార్య లక్ష్మి ఇద్దరు చిన్న ఆడపిల్లలున్నారు. సమాచారం తెలుసుకున్న కొనకనమెట్ల ఏఎస్ఐ ములా మహమూద్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ కాలేజీపై వైసీపీ దుష్ప్రచారం

ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-మార్కాపురం : వెనుకబడిన పశ్చిమ ప్రకాశాన్ని గత వైసీపీ ప్రభుత్వం అడుగడుగునా నిర్లక్ష్యం చేసిందని, మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను మధ్యలో నిలిపివేసిందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీని ప్రైవేటీ కరిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో అందుకు నిరసనగా వైసీపీ పార్టీ శుక్రవారం ఛలో మెడికల్ కాలేజీ కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని త్రిప్పి కొట్టేందుకు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలకు ఆర్భాటంగా శంకుస్థాపనలు చేసిందే తప్ప నిర్మాణ పనులను చేపట్టకుండా ఎక్కడికక్కడ నిలుపుదల చేయడం జరిగిందని విమర్శించారు.

నూరు వసంతాల పార్టీ 'సీపీఐ'

అందె నాసరయ్య

విశాలాంధ్ర-మార్కాపురం : గత శతాబ్ద కాలంగా అట్టడుగు వర్గాల హక్కుల కోసం మరోవైపు దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న పార్టీ సీపీఐ అని ఆ పార్టీ నాయకులు అందె నాసరయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు స్థానిక పూలసుబ్బయ్య శాంతి భవనంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని అందె నాసరయ్య నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్‌కె కాశిం, పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం అందె నాసరయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలోను అనంతరం కార్మిక, కర్షక ప్రజా సమస్యల పరిష్కారం కోసం శతాబ్ద కాలంగా దేశంలో రాజీలేని పోరాటాలను కొనసాగిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కేశవరావు, శంకర్ పాల్గొన్నారు.

పామూరు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-పామూరు : మండల ప్రెస్ క్లబ్ సమావేశం స్థానిక పద్మావతి అతిథి గృహమునందు జరిగింది. ఈ సమావేశంలో విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ

సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఇర్రి హజరత్ రెడ్డి, అధ్యక్షులుగా రాగిపాటి సుధాకర్, ప్రధాన కార్యదర్శి గా షేక్ కాజా మొహిద్దీన్, ఉపాధ్యక్షులుగా అరియారం ఏడు కొండలు, బండి రమేష్, సహాయ కార్యదర్శిగా షేక్ కరీం, కోశాధికారిగా సయ్యద్ రఫీలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఇర్రి హజరత్ రెడ్డి మాట్లాడుతూ వృత్తే పరమావధిగా భావిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు, పిల్లలకు విద్యాసంస్థల్లో రాయితీలు మొదలగు సమస్యల సాధన కోసం నూతన కమిటీ పనిచేస్తుందని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

- ఎస్పీ ఎస్పీ హర్షవర్ధన్ రాజు
- పీసీపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సోమవారం పీసీపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించిన ఆయన.. ఇబ్బందికి పలు సూచనలు చేసారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లోనే మహిళా సహాయక కేంద్రం, రిసెప్షన్, లాక్ అప్ రూమ్స్ పరిశీలించిన ఆయన, అక్కడ ఉన్న పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం చేసారు. పోలీసుల పని తీరును అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషన్ కు ఎవరైనా ఫిర్యాదు చేసేందుకు వస్తే వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి ఎస్పీ సూచించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చేవారి పట్ల మర్యాదగా వ్యవహరిస్తే.. పోలీసుల పట్ల ప్రజలలో గౌరవం పెరుగుతుందని, పోలీస్ స్టేషన్లో సీజ్ చేయబడిన వాహనాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు అనుమతితో వాహనాలను డిస్పోసల్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు స్టేషన్ క్రైమ్ మ్యాప్ లను పరిశీలించారు పోలీసు స్టేషన్ లోని రికార్డ్ లను సైతం పరిశీలించారు. పాత కేసుల పై ప్రత్యేక దృష్టి పెట్టి కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే ప్రాంతాలను గుర్తించి నిరంతరం డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అల్లర్లు చేసిన అలాంటి వారిని ఉపేక్షించవద్దని, లా అండ్ ఆర్డర్ కు విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేసారు. సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలు పట్ల అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పి ఎస్బై జి కోటయ్య స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

అందుబాటులో యూరియా

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని చందవరం గ్రామంలో యూరియాను రైతులకు చేరువ చేసే ప్రభుత్వ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి వి.బాలక్రిష్ణ నాయక్ సోమవారం చేపట్టారు. 12 టన్నుల యూరియాను రైతు సేవా కేంద్రానికి తెచ్చామని, అవసరమైన వారికి సోమవారం కొద్దిమేర పంపిణీ చేయటం జరిగిందన్నారు. అధిక మోతాదులో యూరియాను వాడకుండా వ్యవసాయ సిబ్బంది సూచన మేరకు అవసరమైనంత మాత్రమే యూరియా వేయా లన్నారు. మండలంలో యూరియా అవసరమైన రైతులు సంప్రదిస్తే అవసరమైన మేరకు యూరియా అంద జేయనున్నట్లు ఏఓ తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎగ్గోని క్రిష్టారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

బాలత్రిపుర సుందరీ అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో కొలువైన ఈశ్వరీదేవి అమ్మవారు దసరా నవరాత్రుల సందర్భంగా సోమవారం బాలత్రిపుర సుందరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్రమ అర్చకులు మణిశర్మ అష్టోత్తర శతనామావళి, కళశ పూజ, శ్రీ చక్ర అర్చన, కుంకుమ పూజలు చేసి మహా నైవేద్యం సమర్పించారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. పెదన్నపాలెం గ్రామానికి చెందిన దగ్గుల చిన్న మంగిరెడ్డి దంపతులు అల్పాహారం అందజేశారు. మంగళవారం వేద గాయత్రిగా అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు ధర్మకర్త భైరవానంద స్వామి తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలైన చాఫ్ కట్టర్, గోకులం షెడ్లు, పశువుల దాన రాయితీపై అందిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి రవి అన్నారు. స్థానిక మండల కేంద్రంలో గల పశు వైద్యశాలను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పశువైద్యశాలలో ఆవులకు, గేదెలకు గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రైతులతో మాట్లాడుతూ పశువులకు, జీవాలకు వ్యాధులను గుర్తించి ముందస్తుగా టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఏ హెచ్ ఏ బేతపూడి రామారావు, కే నరేంద్ర, సుంకరి సరోజిని, రైతులు మాజీ టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకట్రావు, నీటి సంఘం అధ్యక్షులు కంకణాల వెంకటరావు, వీరపనేని నాగమల్లి, మాలంపాటి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయము నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి పాతకాలమున మంగళ వాయిద్యాలతో తోరణ బంధన మహా గణపతి పూజ పుణ్యాహవాచనము అఖండ దీప ప్రజ్వలన ఆదిత్య నవగ్రహ మండపారాధన శ్రీ చక్ర యంత్ర అధిష్టాన దేవతలకు పంచామృతాభిషేకము మరియు కుంకుమార్చన కార్యక్రమాలు మహా నివేదన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ స్వర్ణకావచాలం కృత దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

స్వస్తి నారీ సశక్త్ పరివార్‌పై అవగాహన

విశాలాంధ్ర-వెలిగండ్ల : లస్వస్థ నారి సశక్త్ పరివార్ మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన గొప్ప పథకము మహిళలు ఈ పథకంలోని అవకాశాలను వినియోగించుకోవాలని రాళ్లపల్లి క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య అన్నారు. సోమవారం మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో స్వస్తు స్వసక్తి పరివార్ నారి పై డాక్టర్ హైమావతి ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాలకోటయ్య ఏఎన్ఎం సరస్వతి పాల్గొన్నారు.

ఫ్లై ఓవర్ నిర్మించాలి

- జీరో అవర్లో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

విశాలాంధ్ర - గిద్దలూరు : నిత్యం వేలాదిమంది ప్రయాణించే ప్రయాణానికి ఆటంకంగా మారిన రాచర్ల గేటు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అసెంబ్లీలో జీరో అవర్‌లో కోరారు. సోమవారం అసెంబ్లీలో జీరో అవర్లో శాసనసభ్యులు ముత్తమల అశోక్ రెడ్డి గిద్దలూరు సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు కు రావాలంటే రాచర్ల కంభం మండలాలలోని దాదా 15000 మంది ప్రతిరోజు గిద్దలూరు టౌన్ లోనికి వస్తుంటారని ఇటీవల పెరిగిన రైల్ల రాకపోకల వల్ల ఇబ్బందిగా మారిందని తెలిపారు. అత్యవసర వైద్యం అందించుకునేందుకు వెళ్లాలన్న ఈ గేటు కాక మరో మార్గం లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ఈ సమస్య ఉందని దీని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి చర్యలు చేపట్టాలని శాసనసభ్యులు అశోక్ రెడ్డి కోరారు.

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ సీపీఐ

విశాలాంధ్ర-పామూరు : దేశ స్వాతంత్రం కోసం, తెల్ల దొరల మీద పోరాటం చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్నది అన్నారు. సిపిఐ జాతీయ 25వ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్ ప్రాంతంలో ఈ నెల 21వ తేదీ నుండి 25 వరకు జరుగుతున్న నేపథ్యంలో పార్టీ జెండాలను జాతీయ సమితి పిలుపుమేరకు పార్టీ కార్యాలయం వద్ద సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు ఆకుల మోహన్ రావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, మండల సహాయ కార్యదర్శి రాగిపాటి సూరిబాబు, పాలపర్తి మస్తాన్ రావు, ఇర్రి వెంకటరెడ్డి, సత్తార్, పేరం రఘునాథ రెడ్డి, రమణయ్య, వెంకటయ్య, రాజమహేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

29న గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర -ఒంగోలు : ఈనెల 29వ తేదీన ఒంగోలులో నిర్వహించే గుర్రం జాషువా 130వ జయంతి ప్రోగ్రామ్ కరపత్రాలను ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ ఆవిష్క

రించారు. హోటల్ సరోవర్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాదిగ సేవా సమితి కోఆర్డినేటర్ గద్దల వెంకటేశ్వర్లు, పాటిబండ్ల ఆనందరావు, కళల దండోరా ప్రసాద్, అమ్మయ్య, జెడ్డుబాబు, కత్తి కళ్యాణ్ పాల్గొన్నారు.

లేఅవుట్ల క్రమబద్ధీకరణకు మరో అవకాశం

– కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి

విశాలాంధ్ర – కనిగిరి : మున్సిపాలిటీలోని అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని మునిసిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్ రెడ్డి వెల్లడించారు. సోమవారం మునిసిపల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం, రియల్టర్లతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులు, లే అవుట్ యజమానులు 2025 జూన్ 30 లోపు తమ ప్రాపర్టీలను రేగ్యులర్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు గడువు 2025 అక్టోబర్ 24 వరకు ఉండనున్నదని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్లు వంటి ఆధారాలతో పాటు, పురపాలక శాఖ వెబ్‌సైట్ లేదా టౌన్ ప్లానింగ్ అధికారుల సహాయంతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలానే పట్టణ పరిధిలో తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని బకాయిలు చెల్లించని కనెక్షన్లను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వ్యాపార సంస్థలు బకాయిలు చెల్లించకపోతే వాటిని సీజ్ చేయాలని తెలిపారు. అనధికారిక కనెక్షన్లపై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సువర్ణ కుమార్, మేనేజర్ బి ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్ కోటేశ్వరరావు, ఇతర సిబ్బంది, రియల్టర్లు పాల్గొన్నారు.

దామచర్ల ఆంజనేయులు వర్ధంతి

విశాలాంధ్ర -ఒంగోలు : మంత్రివర్యులు విద్యాదాత దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతిని ఒంగోలులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద నున్న ఆంజనేయులు విగ్రహానికి, పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్, ఆంజనేయులు విగ్రహాలకి నివాళులు అర్పించడం జరిగినది. ఉమ్మడి జిల్లాలో తెలుగు దేశం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసారు అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని పెద్దాయనకు నివాళులు అర్పించడం జరిగినది.

సమతుల్య ఆహారంతో పోషకాహార లోపం దూరం

విశాలాంధ్ర – కనిగిరి: రాష్ట్రీయ 8వ పోషణ మాసం–2025 తోపాటు ప్రధానమంత్రి స్వస్థనారి – స్వశక్తి పరివార్ వేడుకలను సోమవారం కనిగిరి మండలం తక్కెళ్ళపాడు సచివాలయంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి, డాక్టర్ ఏ సృజన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సృజన మాట్లాడుతూ మనకు దొరికే తృణధాన్యాలు, పప్పు ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లువంటి సమతుల ఆహారాన్ని తీసుకోవడం వల్ల పోషకాహార లోపాన్ని నివారించవచ్చు అన్నారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ 0–3 సంవత్సరాల పిల్లలలో ప్రేరణ యొక్క ప్రాముఖ్యతను, పిల్లలలో వయసుల వారీగా అభివృద్ధి మైలు రాళ్లపై తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిచ్చాల శ్రీనివాసరెడ్డి, సులోచన, వి.కిషోర్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పి.శైలజ, రమణమ్మ, కళ్యాణి, సహాయకురాలు ధనలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో 'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్యాధికారిణి డాక్టర్ ఎన్ యశిత అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు మండల విద్యాశాఖ అధికారులు సంజీవి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ అభియాన్‌లో భాగంగా మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు, గర్భిణీలకు యాంటీనేటల్ చెకప్, రక్తపోటు, షుగర్, కంటి దంత పరీక్షలు, రక్తహీనత (అనీమియా), క్షయ వ్యాధి సికిల్ సెల్, అనీమియా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 306 మంది వైద్య సౌకర్యాలు వినియోగించు కున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు మంజుల వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యసేవలు..మహాభాగ్యం

గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పేద వర్గాల వారికి, వైద్యం అందించడమే నిజమైన సేవ చేసినట్లు అని ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా హస్పటల్ వైద్యులు, సూపరిండెంట్ నాగమహేశ్వరి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోనూతనంగా ఏర్పాటు చేసిన కంటి సేవ సెంటర్ ను ఇంచార్జి ఎరిక్షన్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పేద వర్గాల వారికి వైద్యం అందించడం, దేవుడికి నిజమైన సేవ చేసినట్లే అని తెలిపారు. ఈ,కార్యక్రమంలో వైద్యులు కృష్ణారెడ్డి, గైనకాలజిస్ట్ కాదరయ్య, సంజీవు, లావణ్య, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హరిక, మండల తెదేపా అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ మాబు, జనసేన కన్వీనర్ మురళి, మాజీ సర్పంచ్ వెచ్చా హర గోపాల్, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు సూరవరం గండి వీరా రెడ్డి, దొడ్డ శేషాద్రి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి,జడి లక్ష్మయ్య, ప్రకాశం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డి, ఈదర మల్లయ్య, తంగిరాల చెన్నారెడ్డి, యలకపాటి చెంచయ్యా గుండా రెడ్డి వెంగళరెడ్డి, మరియు టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

సీపీఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పంజాబ్ రాష్ట్రంలో చండీఘర్‌లో జరుగు 25 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలనీ ఎర్రగొండపాలెం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య సీపీఐ జండాను ఎగురవేసి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సీపీఐ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలనీ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో పూర్ణ కంటి తిరుమలయ్య, మస్తాన్, రాములు, పాపయ్య, మద్దయ్య, ఏఐటిసి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయులు వర్ధంతి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండల కేంద్రమైన పొన్నలూరులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం దామచర్ల ఆంజనేయులు 18వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ దామచర్ల ఆంజనేయులు హయాంలో మండలంలో, నియోజవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, గుమ్మల్ల వెంకట్రావు, మన్యం రమణయ్య, దాసరి కృష్ణారావు, మోరుబోయిన మాల్యాద్రి, గట్టుబోయిన మల్లికార్జున, కాటూరి మాధవరావు పాల్గొన్నారు.

సేంద్రియ కూరగాయల స్టాల్ ఏర్పాటు

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో సోమవారం సేంద్రియ కూరగాయలు, ఆకుకూరలు స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వి.రాము మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేంద్రియ కూరగాయల వాడుదామని, సేంద్రియ ఆకుకూరలు, కూరగాయలు తినటం వల్ల పోషక విలువలు, ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందాకిని, జోష్న, విజయలక్ష్మి, నాగరాజు, ఏడుకొండలు, సుధీరు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి మహిళ మృతి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని వెంకుపాలెం గ్రామం సమీపంలో సోమవారం బైక్ అదుపుతప్పి ఖాసింబి(53) మహిళ మృతి చెందారు. కనిగిరి టకారిపాలెం చెందిన ఖాసింబి తన కుమారుడు

నాయబ్ రసూల్‌తో కలిసి ఒక వేడుకకు కోసం కందుకూరు మోటార్ సైకిల్‌పై బయలుదేరారు. వెంకిపాలెం సమీపంలో బైక్ అదుపుతప్పి కింద పడగా ఖాసింబికి గాయాలయి .ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ నాయబ్ రసూల్ కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కనకదుర్గమ్మ గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-కురిచేడు : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సోమవారం మొదటి రోజున ప్రారంభించారు స్థానిక దర్శి రోడ్డులో శ్రీనివాస నగర్‌లో వెలసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారికి నాగార్జునసాగర్ కాలువ నుండి గంగాజలం తీసుకువచ్చి అమ్మవారి కలశ పూజ కార్యక్రమం ప్రారంభించారు. మహిళలు పాల్గొని మేళ తాళాలతో గంగాజలాన్ని ఆలయం వద్దకు చేర్చారు. అనంతరం అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ జ్ఞాన ప్రసూనాంబ శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవాలయంలో ప్రసూనాంబ సమేత దేవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ నవరాత్రులు ప్రారంభించారు. అలాగే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవాలయంలో బాల త్రిపుర సుందరి అలంకారంగా భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్'

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ నాగ మహేశ్వరి ఆధ్వర్యంలో దోర్నాల వైద్యాధికారులు సోమవారం స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వై.పాలెం టిడిపి ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దోర్నాల ప్రభుత్వ వైద్యశాల యందు స్వస్తినారి సక్షత్ పరివార్ అభియాన్ డాక్టర్ నాగమహేశ్వరి ,డాక్టర్ సంజీవ్, చింతల వైద్యాధికారి డాక్టర్ యాగ్నిక్, గైనకాలజిస్ట్ ఖాదరయ్య, డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ లావణ్య, డాక్టర్ మౌనిక, డాక్టర్ ఆనంద రామ్, వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగంగా స్త్రీ యొక్క ఆరోగ్యం గురించి చెబుతూ అందరికీ బీపీ షుగర్లు రక్తహీనత ఉన్నవారికి సికిల్ సెల్ అని మీ య పరీక్షలు, ఎన్సీడీసీడీ ఐడీలు క్రియేట్ చేయడం జరిగింది.

వైసీపీ బలోపేతానికి కార్యకర్తలు వెన్నెముక

రేపల్లె వైసీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వైసీపీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసే వచ్చే ఎన్నికలలో అధికారాన్ని పొందేందుకు కృషి చేయాలని రేపల్లె వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం రాత్రి మండల పరిధిలోని రాజోలు పంచాయితీ నుండి మండల యువజన విభాగం అధ్యక్షుడు తుమ్మ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 200 మంది కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని,ఎన్నికల హామీని ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అందరికీ అన్ని విధాలైన పథకాలు అందవని,మధ్యవర్తులు అధికారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే జమ అయ్యేలా చేశారని గుర్తు చేశారు. పథకాలని అమలు చేశామని అట్టహాసంగా గొప్పలు చెప్పుకునేందుకు సభల నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కూటమి ప్రభుత్వానికి డిపాజిట్లు కూడా దక్కమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దుండి వెంకటరామిరెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టు సాంబశివరెడ్డి, గోపిరెడ్డి, నాగరాజు రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వర్ణమాల బొమ్మల కొలువు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరు పంచాయితీ పరిధిలోని రామిరెడ్డిపాలెం అంగన్వాడీ సెంటర్లో ఐసీడీఎస్ సంతమాగులూరు ప్రాజెక్టు సూపర్వైజర్ జి.ప్రమీల ఆధ్వర్యంలో సోమవారం పోషణ్ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లతో కలిసి చిన్నారులకు వర్ణమాలపై అవగాహన కల్పించేలా వినూత్నమైన రీతిలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి.అ అక్షరం నుంచి ఱ వరకు అట్టలపై గీసి,చక్కగా బొమ్మల ఆకృతులతో సుందరంగా తీర్చిదిద్దా రు.ఈ విధానంతో పిల్లలు వాటిని త్వరగా గుర్తుపట్టి చదవడానికి సులువుగా ఉంటుందని అన్నారు. అంగన్‌వాడీలు తిరుమల,ఇందిర, దుర్గ,అపర్ణ,పద్మ, బోడెమ్మ,చిన్నమ్మాయి,బసవమ్మ, మస్తానమ్మ, షాకీరా,మస్తాన్ బి పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా కాలువ కట్టపై వంతెన

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని రామాంజనేయపురం నుండి బుసవారిపాలెం గ్రామం మధ్య ఎన్.ఎస్.పి కాలవపై ఉన్న వంతెన కూలిపోవడంతో ప్రత్యామ్నాయంగా సిమెంట్ గొనెలు నిర్మించి వాటి మీదగా ప్రయాణిస్తూ ఉన్నారు.ఇటీవల వర్షాలు భారీగా కురవడంతో మట్టి కోతకు గురవడంతో ప్రమాదాలకు భరితంగా ఉంది.నిత్యం పది గ్రామాల రైతులు ఈ మార్గంలో వాహనాలపై రాకపోకలు సాగిస్తూ ఉంటారు. వెంటనే అధికారులు బ్రిడ్జిపై నూతన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతో ఉందని ప్రజలు అంటున్నారు.

వెంకట్రావు తల్లి మృతి

విశాలాంధ్ర - నిజాంపట్నం : బీసీ సంక్షేమ సంఘం యువజన రేపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు కొనికి వెంకట్రావు తల్లి కొనికి కుమారి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఆమె మృతి పట్ల నర్రా సుబ్బయ్య విచారం వ్యక్తం చేశారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.నివాళులర్పించిన వారిలో నిజాంపట్నం పీఏసీఎస్ అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్,బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు,నర్రా సునీల్,నిజాంపట్నం టీడీపీ టౌన్ అధ్యక్షుడు ఖాదర్ బాబు,టీడీపీ నాయకులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ పెద్దలు,టీడీపీ కార్యకర్తలు ఉన్నారు.

రాధామనోహర్ దాస్‌ను కలిసిన తాండ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్లలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమంలో రాధా మనోహర్ దాస్‌ని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికుల కలసి మర్యాదపూర్వకంగా కలిశారు.రాధా మనోహర్ దాస్ ప్రత్యేకంగా మాజీ సైనికుల గొప్పతనం గురించి,దేశానికి సైనికుల అవశ్యకత గురించి వివరించి జై జవాన్ భారత మాతకు జై నినాదాలతో హోరెత్తించి తన దేశ భక్తిని సైనికుల పట్ల తనకున్న ప్రేమానురాగాలను చాటుకున్నారన్నారు.ఆయనను కలిసిన వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు,జాయింట్ సెక్రటరీ పీటా సారధి,రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరిరావు, సీనియర్ మాజీ సైనికులు పసుపులేటి ప్రసాద్,డి.వెంకటేశ్వర్లు, రుక్మధరరావు, మేకా ఏడుకొండల రావు,మర్రి వీరస్వామి పాల్గొన్నారు.

ఆంజనేయులు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-టంగుటూరు : స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు సేవలు ఎప్పటికీ మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం మండల కేంద్రమైన టంగుటూరులో దామచర్ల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా కొండేపి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఆయనకు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన నిర్వహించారు.

ప్రతిభ విద్యార్థులకు పురస్కారం అందజేత

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చదువులోనూ,కళలలోనూ,క్రీడలలోనూ ప్రతిభ చూపినవారికి గుర్తింపు తప్పనిసరి ఆ గుర్తింపునే పురస్కారాల రూపంలో అందజేయడం సంతోషకరమని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పుల్లగూర జయశీలరావు అన్నారు. కళాశాల స్థాపకులు పుల్లగూర జయరావు, సలగల ఇశ్రాయేలు మెమోరియల్ స్ఫూర్తి పురస్కారాలను జయరావు కుమారుడైన జయశీలరావు ఈ నగదు పురస్కారాలను అందజేశారు.సోమవారం కళాశాల కరస్పాండెంట్ విద్యాసాగర్,ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చి సంఘ కాపరి పిల్లి దేవదాసు వాక్య పరిచర్య అందించి బాలుడు నడవవలసిన త్రోవను కూర్చి యువతకు వివరించారు.అనంతరం 2024-25 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, సీఈసీ గ్రూపులలో ప్రథమ,ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. ఎంపీసీలో ఐశ్వర్య అనే విద్యార్థి మొదటి స్థానంలో నిలువగా ద్వితీయ స్థానంలో టి.దాసు సీఈసీలో ప్రథమ స్థానంలో ఎల్.రాజేష్ ద్వితీయ స్థానంలో నల్లబొయిన అయ్యప్ప బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పిడి.డి.విద్యాసాగర్,కె.ఎం నవరత్న కుమారి,అధ్యాపక సిబ్బంది మంజుల, సుమ, చినపాప,షీలా,రవిచంద్ర,గాస్పర్,అధ్యాపకేతర సిబ్బంది వినీల, నీలిమ,జార్జ్ విన్సెంట్, జ్యోతి,అక్తరున్నిసా,విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టాపాస్ పుస్తకం ఉంటేనే యూరియా

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని చెన్నుపల్లి, ముక్తేశ్వరం, భూసవారిపాలెం గ్రామాల్లో ఎక్కువ విస్తీర్ణంలో అగ్రహారం భూములు కలవు 80 సంవత్సరాల నుంచి రైతులు వ్యవసాయం సాగు చేస్తూ ఉన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో యూరియా పట్టాపాస్ పుస్తకం ఉంటేనే రైతుకు యూరియా ఇస్తున్నారని రైతులు వాపోతున్నారు.అగ్రహార భూములకు ఇవ్వటం లేదని మేము అధికారులకు వివరించడంతో చూద్దాము అని సమాధానం చెబుతున్నారు.నారుమళ్లకు యూరియా చల్లుదామంటే బ్లాక్‌లో అధిక రేటులో కొనుకోవాలసి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. బల్లికురవ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావును సంప్రదించగా త్వరలో విఆర్ఓ సంప్రదించి అగ్రహారం భూముల రైతులకు యూరియా ఇస్తామని చెప్పారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : గ్రామీణ ప్రాంతాలలో స్త్రీలు ఆర్థికంగా బలంగా ఉంటేనే ఆ కుటుంబం బలంగా ఉంటుందని యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తెలిపారు. మండలంలోని పునూరు గ్రామంలో స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లతోపాటు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బోయపాటి సాంబశివ రావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బత్తుల కృష్ణవేణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా ఎదగాలని వారు ఆర్థికంగా ఎదిగి బలంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం బలంగా ఉంటుందని అందుకుగాను ఆరోగ్య సిబ్బంది చేస్తున్న ప్రచారం ఎంతగానో ఉపయోగపడుతుందని అని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్త్రీల ఆర్థిక ఎదుగుదలకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నదని వాటిని ప్రచారం చేస్తున్న ఆరోగ్య సిబ్బందికి అందరూ కృతజ్ఞతలు తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈదల అనిల్ కుమార్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్ష,హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.అంజుమ్మ, అనంతవరం ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌమ్య,సీఎంఓ కే. చంద్రశేఖర్, హెచ్ఎస్ నాగేశ్వరరావు,హెచ్.వి సునంద, పూనూరు గ్రామ కార్యదర్శి భాగ్యరాజ్,బి. వెంకటేశ్వరరావు,జి.ప్రభాకర్‌రావు ఇంకా ఆరోగ్య సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం:అనగాని శివప్రసాద్

విశాలాంధ్ర - రేపల్లె : తీర ప్రాంతంలో మహిళల కోసం ప్రత్యేకంగా రేపల్లె ప్రభుత్వ వైద్యశాలలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు.స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రేపల్లె ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ రేపల్లె కొలసాని పృథ్వి శ్రీగణేష్ తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఐఎంఏ రెడ్ క్రాస్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని వైద్య శిబిరాన్ని టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ, సాగునీటి సంఘాల చైర్మన్ పి.మురళీధర్ రావు,టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి.శ్రీనివాసరావు,రవిశంకర్, ధర్మతేజ,డి.రంగారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,గొరకాయపాలెం విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీని సోమవారం నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి హాజరయ్యారు. ఈసందర్భంగా 400 మంది విద్యార్థులకు మంత్రుల చేతులు మీదుగా సైకిళ్లు అందజేశారు.అదేవిధంగా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించారు.అనంతరం జరిగిన ప్రధానోపాధ్యాయిని సువర్ణ పద్మావతి పదవీవిరమణ సన్మానసభలో పాల్గొన్నారు.

పేదలకు ఏఎంసీ ద్వారా ఉల్లి

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా పేదలకు ఉల్లిపాయలు పంపిణీ చేస్తున్నామని ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకటరావు తెలిపారు.ఉల్లి పండించిన రైతులకు మార్కెట్‌లో సరైన ధర లేనందున ఉల్లి రైతులను ఆదుకోవాలనే ఉదేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేసి పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువు ఉల్లిపాయలను పర్చూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ద్వారా స్థానిక బొమ్మల సెంటర్‌లో సోమవారం కిలో రూ.11 అందిస్తుందని వెంకట్రావు తెలిపారు.కార్యక్రమంలో ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్,మండల పార్టీ అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్,కూరపాటి జగన్,సమీర్, ఖాజావలి,లంక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావు మృతికి నివాళులు



విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు గాంచిన వ్యక్తి కొల్లాటి సుబ్బారావు (80) అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు.ఆయన మృతి పట్ల మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణరావు, నిజాంపట్నం మండల ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల,హరనాథ్ బాబు,పల్లవసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు మోపిదేవి శివ నాగరాజు తోపాటు నిజాంపట్నం మత్స్యకార పెద్దలు, శ్రేయోభిలాషులు,గ్రామ ప్రజలు,పలువురు విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియలు స్వగ్రామమైన నిజాంపట్నంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండలంలోని పలు ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏల్చూరులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు,పాటిమీద బజార్, లైబ్రరీ సెంటర్లలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు డాక్టర్ వినుకొండ సత్యవరప్రసాద్, అన్నలూరి వెంకటేశ్వరరావు,వినుకొండ శరత్‌బాబు ఆధ్వర్యంలో దేవతా మూర్తులకు అభిషేకాలు,అర్చనలు,కుంకుమ పూజలు,విశేష అలంకరణలు చేశారు.తొలి రోజు కావడంతో మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, అమ్మవార్లను దర్శించుకున్నారు.కాయకర్పూరం సమర్పించారు.ఆలయ అభివృద్ధి కమిటీ వారు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

వాసవి కన్యకాపరమేశ్వరిగా అమ్మవారు

విశాలాంధ్ర-కంభం : దసరా పండుగ నవ రాత్రులను పురస్కరించుకొని జరుగుతున్న అమ్మవారి అలంకరణలో భాగంగా సోమవారం భక్తులకు వాసవి కన్య కాపరమేశ్వరిగా అమ్మవారిని అలంకరణ చేసారు .

ఎమ్మెల్యే వేగేశన వ్యాఖ్యలు దురదృష్టకరం

ఇనగలూరి మాల్యాద్రి

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ నిర్మాణంలో ఉన్న బాపట్ల మెడికల్ కాలేజ్ పరిశీలన అనంతరం ఆవేశంలో ఓ ఎమ్మెల్యేను సంగతి మర్చిపోయి ఇష్టానుసారంగా మాట్లాడటం వైసీపీపై తీవ్రస్థాయి విమర్శలు చేయడం దురదృష్టకరమని వైసీపీ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి తెలిపారు.పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్లకు కోన రఘుపతి ఎమ్మెల్యేగా మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయకుండా ఏం పీకారు అని స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేసిన వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు.బాపట్లకు జిల్లా తెచ్చింది కోన రఘుపతి అని జిల్లాలను అనుసంధానం చేస్తూ రెండు జాతీయ రహదారులు తీసుకొచ్చారన్నారు.బాపట్ల అభివృద్ధికి మెడికల్ కళాశాల దోహదపడుతుందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వద్ద అనుమతులు మంజూరు చేయించారన్నారు.రూ.90 కోట్లతో పునాది పూర్తి చేశారన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4,500 నివాస స్థలాలు మంజూరు చేసిన ఘనత కోనకు దక్కుతుందన్నారు.రాష్ట్రంలో అన్నిచోట్ల సెంటు నివాసి స్థలం ఇస్తే బాపట్లలో 1.5 సెంటు స్థలం కేటాయించారన్నారు.అంత గొప్ప ఆదర్శ మూర్తి కోన ప్రాతినిధ్యం వహించిన బాపట్లకు గడిచిన 16 నెలల్లో మీరేం చేశారనేది చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మీరేమీ చేయక పోగా చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడం సరికాదన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించాలి

జిల్లా ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్

విశాలాంధ్ర - బాపట్ల : అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు లబిస్తాయని,ప్రతి అర్జీకి తప్పనిసరిగా పరిష్కారం చూపాలని జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్ తెలిపారు.పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాలు ద్వారా తమ సమస్యలను విన్నవించారు.తన పరిధిలోని వాటికి ఆయన అక్కడికక్కడ పరిష్కార మార్గం చూపారు.కొన్నిటిని పరిశీలనకు,మరికొన్నిటిని విచారణకు ఆదేశిస్తూ సంబంధిత శాఖల అధికారులకు పురమాయించారు.ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.అర్జీలను గడువు లోగా పరిష్కరించాలని,పరిష్కరించిన తదుపరి సంబంధిత అర్జీదారులకు లిఖిత పూర్వకంగా లేఖ పంపాలన్నారు.అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని సూచించారు. పిజిఆర్ఎస్ అర్జీలను పరిష్కరించడానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించా లన్నారు.ఈ కార్యక్రమంలో ఉప కలెక్టర్ ఎస్.లవన్న,డిపిఓ ప్రభాకర్‌రావు అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై శిక్షణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రతి సిఆర్‌సి రోజు 50 కుటుంబాలకు ఇంటింటికి తిరిగి చెత్త సేకరణపై అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎండిఓ కేజీపి శ్రీనివాసన్ అన్నారు.సోమవారం చెరుకుపల్లి సంపద సృష్టి కేంద్రంలో సిఆర్‌సిలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెరుకుపల్లి, నగరం,భట్టిప్రోలు,కొల్లూరు,వేమూరు మండలాల నుండి సిఆర్‌పిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వెయ్యి కుటుంబాలకు ఒక సిఆర్‌సిని కేటాయించి ప్రతిరోజు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా పంచాయితీ పారిశుధ్య కార్మికులకు అందించే విధంగా గ్రామ ప్రజలకు శిక్షణ ఇవ్వాలన్నారు.స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.మల్లికార్జున్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ఠతకు భూమిపూజ

విశాలాంధ్ర - కారంచేడు : కారంచేడు అంబేద్కర్ కాలనీలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపనకు సంబంధించి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దాదాపు 33 సంవత్సరాలుగా కాలనీలో నివసిస్తున్న ప్రజలకు ఇప్పటి వరకు అంబేద్కర్ విగ్రహం లేకపోవడం బాధాకరం అని స్థానికులు పేర్కొన్నారు.ఈ లోటును పూరించేందుకు పెద్దలు,యువకులు,కాలనీ వాసులు ఐక్యంగా ముందుకొచ్చి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం కాలనీలో ప్రతిష్టాపన కావడం ద్వారా సామాజిక సమానత్వం,విద్య,హక్కుల సాధనపై అవగాహన మరింత పెరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాలనీలోని పెద్దలు, యువత,మహిళలుపాల్గొని భూమి పూజలో భాగస్వాములయ్యారు.

జీవో 1793ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-పామూరు : జీవో నెంబర్ 1793 ను మండల కాపు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, పిఎసిఎస్ అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, నీరుకట్టు రసూల్, బండ్ల నారాయణ,నరసింగు సాంబయ్య , కొండిశెట్టి వెంకటరమణయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మోడీ , నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల కేంద్రమైన స్థానిక మమ్మీ డాడీ సెంటర్ లో సోమవారం పామూరు బిజెపి మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శ్రీనివాసులు అధ్యక్షతన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, భారత దేశ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజలకు జరిగే మేలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొల్ల నరసింహారావు పందిటి హరీష్, ఇగ్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు నర్సింగ్ సాంబయ్య, పందిటి హరీష్, ఆకుపాటి వెంకటేష్, బండ్ల నారాయణ, కృషి సేవా సంస్థ అధ్యక్షుడు ఎస్కే నాయబ్ రసూల్, నీరు కట్టు నాయిబ్ రసూల్ బిజెపి నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వల్లూరమ్మ దేవస్థానంలో మారిటైమ్‌బోర్డు చైర్మన్ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-టంగుటూరు : దేవి నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రమైన టంగుటూరులోని శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు.

శనగలు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జిల్లాలో రైతుల వద్ద నిల్వలు ఉన్న శనగలను పదివేలకు కొనాలని లేకుంటే మూడువేల రూపాయల బోనస్ ఇవ్వాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె జయంతిబాబు, కిసాన్ సంయుక్త మోర్చ నాయకులు హనుమారెడ్డిలు డిమాండ్ చేసారు. సోమవారం మండలంలోని ఉప్పుగుండూరు మార్కెట్ యార్డులో కిసాన్ సంయుక్త మోర్చ ఆధ్వర్యంలో శనగ రైతుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జయంతిబాబు, హనుమారెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా శనగపంట సాగుచేసారు గత రెండు సంవత్సరాలు ఎన్నో ఒడిదుడుగులు అధికమించి పండించిన శనగ పంటను కోల్డ్ స్టోరేజ్ ల్లో నిల్వచేసారు విత్తనం వేసేటప్పుడు 10 వేల ఉన్న శనగ రేట్లు ఒక్కసారిగా 5 వేలకు దిగజారడంతో రైతాంగం దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టు మిట్టాడు తున్నారు ఒకప్రక్క తెగుళ్ళు ,మరోప్రక్క రేట్లు దిగజారడంతో రైతాంగంపరిస్థితి అగమ్య గోచరంగా మారింది శనగ పంట కు తెగుళ్ళు రావడంతో శనగ పంటసాగు విస్తీర్ణం తగ్గించి పొగాకు పంటను అత్యధికంగా సాగు చేసారు అది అమ్ముడు పోగా నష్టాలబాట పట్టారు తిరిగి ఏ పంట వేయాలో అయోమయంలో ఉన్నారు. ఈనేపధ్యంలో కోల్డ్ స్టోరేజ్‌ల్లో నిల్వ ఉన్న శనగలను పదివేలకు కొనాలని లేదా మూడు వేలు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని తీర్మానించా రు ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు టి శ్రీకాంత్ ,జి బసవపున్నయ్య, చెరుకూరి వాసు, గాదె నాగేశ్వరరావు, వివిధ గ్రామాల శనగ రైతులు పాల్గొన్నారు.

మంత్రి ఆనంను కలిసిన బైరెడ్డి,దారపనేని

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి దేవదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి తో ఇంద్ర కీలాద్రి పై వెలసియున్న శ్రీ కనక దుర్గ అమ్మవారిని సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారు దసరా నవరాత్రులు సందర్భంగా మొదటి రోజు బాల త్రిపురసుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నియోజకవర్గం లోని తెలుగు దేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలందరికీ దసరా నవరాత్రులు ప్రారంభం శుభాకాంక్షలు బైరెడ్డి జయరామిరెడ్డి,దారపనేని చంద్రశేఖర్ తెలిపారు.

ఎంపీడీవోగా ప్రతాప్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-సి ఎస్ పురం : సి ఎస్ పురం మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా వి. ప్రతాప్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదోన్నతి పొంది సి ఎస్ పురం నకు నిర్మించారు ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన ఎల్. బ్రహ్మయ్య నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఇద్దరికీ శాలువాలు కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : అక్క తమ్ముడు మధ్య గొడవలో అక్క ఎం అరుణ బాయి(16) మైనర్ పొలానికి వెళ్లి ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతం పాలుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు ఎం అరుణ బాయి గ్రామంలో ఓ బావి దగ్గర నుంచి నీరు తెచ్చుకుంటూ కాలం గడుపుకునేవారు. సోమవారం అక్క తమ్ముడుని బావి దగ్గరికి వెళ్లి నీళ్లు తీసుకొని రా అని చెప్పాక తమ్ముడు వినకపోవడంతో మనస్థాపనకు గురై పొలాల్లోకి వెళ్లి ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు.

భార్య చికెన్ వండలేదని భర్త ఉరేసుకుని ఆత్మహత్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : భార్య చికెన్ వండలేదని మనస్తాపనకుగురై చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఇళ్ల లక్ష్మీనారాయణ (25) వివాహి పొలానికి వెళ్లి ఎవరు లేని సమయంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘట యర్రగొండపాలెం మండలంలోని గోళ్లవిడిపి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు లక్ష్మీనారాయణ భార్య, ఆయనకు రోజు పచ్చడి పెడతావ్ అంటూ భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగింది. నిన్న ఆదివారం కావడంతో లక్ష్మీనారాయణకు చికెన్ తినాలని పించింది. వండలేదని మనస్థాపానికి గురై ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు. మృతుడికి కుమారుడు ఉన్నాడు.

రైతు సేవా కేంద్రాలకు మినుము విత్తనాలు

విశాలాంధ్ర - తర్లుపాడు : తర్లుపాడు మండలంలో 30 శాతం రాయితీతో 60 క్వింటాళ్ళు టీబీజీ 104 రకం పాలిష్ మినుములు కేటాయించినట్లు మండల వ్యవసాయ అధికారి పి జోష్న దేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతు సేవా కేంద్రాలకు మినుము విత్తనాలను మండల వ్యవసాయ అధికారి కేటాయింపులు జరిపినట్లు తెలిపారు. 4కేజీల పూర్తి ఖరీదు రూ 552 రూపాయలని,సబ్సిడీ 164 రూపాయలనీ తెలిపారు.రైతు వాటా 386.40 రూపాయలని తెలిపారు. ఇది ఖరీఫ్ అలాట్మెంట్ కాబట్టి అవసరమైన,సాగు చేసే రైతులు ఈ నెలాఖరులోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.రైతులు పట్టాదారు పాసు పుస్తకం,ఆధార్ కార్డు,సెల్ ఫోన్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి, రిజిస్ట్రేషన్ చేసి,నగదు చెల్లించిన రెండు రోజులకు విత్తనాలు అందజేయబడతాయని తెలిపారు.రబి సీజన్ కు కావలసినటువంటి విత్తనాలు మరల అక్టోబర్ 1 నుండి అందజేస్తామని తెలియజేశారు. విత్తన శుద్ధికి అవసరమైన ట్రైకోడెర్మా విరిడి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు కేజీ 50 రూపాయలకు అందజేస్తున్నట్లు తెలిపారు. రైతుల అవసరాల మేరకు కావలసిన మినుము విత్తనాలను సకాలంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పొలాలు పదునైనందున మినుము పంటను సాగు చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు.

వృత్తి విద్య కోర్సులతోనే ఉజ్వల భవిష్యత్తు

ఏపీజీబీ మేనేజర్ సీహెచ్ మహేష్

విశాలాంధ్ర -తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు దసరా సెలవుల్లో భాగంగా పది రోజుల ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం సోమవారం నుండి మొదలైనది అందులో భాగంగా తూర్పు గంగవరంలోనే ఏపీజీ బ్యాంకు ను సందర్శించిన పదవ తరగతి విద్యార్థులు బ్రాంచ్ మేనేజర్ విద్యార్థులకు బ్యాంకు రంగం పైన అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు సేవలు గురించి తెలియజేశారు మొత్తం పాఠశాల నుండి 49 మంది విద్యార్థులు ఇంటర్నెట్ షిప్ లో పాల్గొన్నట్లు పిఎం శ్రీ ఒకేషనల్ ట్రైనర్లు యరగొర్ల అంజిబాబు మరియు సిహెచ్ డేవిడ్ తెలియజేశారు .అందులో భాగంగా బ్యాంకింగ్ రంగానికి సంబంధించి 25 మంది విద్యార్థులు బ్యాంక్ రంగానికి సంబంధించిన సర్వీస్ సెంటర్లకు మరియు హెల్త్ కేర్ రంగానికి సంబంధించి 28 మంది విద్యార్థులు హాస్పిటల్ మరియు హాస్పిటల్‌కి రంగానికి సంబంధించిన క్లినిక్ సెంటర్లలో పాల్గొన్నారు.

తాతిరెడ్డి మల్లమ్మకు నివాళులు

విశాలాంధ్ర - తర్లుపాడు : అనారోగ్యంతో తర్లుపాడు మండలం మీర్జపేట మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తల్లి మల్లమ్మ (85) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నా వైసీపీ సీనియర్ నాయకులు,రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి సోమవారం తాతి రెడ్డి రంగారెడ్డి,మల్లారెడ్డి నివాసానికి వెళ్ళి తాతిరెడ్డి మల్లమ్మ పార్థీవదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు మురారి మల్లమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

సిద్ధవరంలో స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని సిద్ధవరం గ్రామంలో గల గ్రామ సచివాలయం నందు గొట్ల గట్టు వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఆధ్వర్యంలో సోమవారం స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 152 మంది గర్భిణీలు బాలింతలకు బిపి షుగర్ తదితర పరీక్షలు నిర్వహిం చి మందులు అందజేశారు. ఆరోగ్య సూచనలు సలహాలు చేశారు .ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జే వెంకటేశ్వర్లు, ఎం ఎల్ హెచ్ పి లు సంయుక్త, గౌతమ్ ఆరోగ్య కార్యకర్తలు డి సుజాత లక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజుసందర్శించి ,పరిసరాలను పరిశీలించారు. ఆయనకు ముందుగా పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. హర్షవర్ధన్ రాజు సిబ్బందితో మండలంలోని సమస్యలను తెలుసుకొని తగు సూచనలు తెలిపారు. ట్రాఫిక్ ,డ్రంక్ అండ్ డ్రైవ్ పై సిబ్బందికి పలు సలహాలు తెలిపారు. ఆయన వెంట డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి సి ఐ రాఘవేంద్రరావు తదితరులు ఉన్నారు.

పెద్దరాజుపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి దిశగా ప్రభుత్వము అనేక సంక్షేమ కార్యక్రమాలు , సౌకర్యాలు కల్పిస్తుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు మండలంలోని పెద్దరాజుపాలెం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం స్వస్త్ నారీ శక్తి - పరివార్ అభియాన్ లో భాగంగా 8వ జాతీయ పోషణ మహోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ టీడీపీ అధ్యక్షులు దనెంకుల మాల కొండయ్య, టిడిపి సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణంరాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దర్శి ఆదినారాయణ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల ఆరోగ్య రక్షణ, సకల రకాల పౌష్టికాహారం అందించడంలో పోషణ మహోత్సవం ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు మరింత వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పోషణతో కూడిన ఆహారం, ఆరోగ్యకరమైన కుటుంబాల ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, అంగన్వాడీ టీచర్, ఏఎన్ఎం, వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com మంగళవారం 23 । సెప్టెంబరు । 2025

పాలనలో పారదర్శకంగా పని చేయాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లా యంత్రాంగం పరిపాలనలో పారదర్శకంగా,నాణ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అన్నారు.సోమవారం,స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ కలెక్టర్ కార్యాలయ పిజిఆర్ఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా పాలనలో అన్ని విభాగాల్లో ఇతర జిల్లాల కంటే ర్యాంకింగ్లో మొదటి మూడు వరుసల్లో ఉండే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు.ప్రతి ఉద్యోగి పోటీతత్వంతో పనిచేయాలన్నారు.పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి సమస్యను పారదర్శకతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని ఆయన చెప్పారు. పీజీఆర్ఎస్‌కు సంబంధించి నివేదికల విభాగాలను మండల,శాఖల,అధికారుల వారీగా తయారుచేసి అందజేయాలని ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.జిల్లాలో ఏమైనా సమస్యలు ఏర్పడిన యెడల,వాటి విషయాలు తెలుసుకుని సత్వర పరిష్కార చర్యల కొరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డిఆర్ఓకు తెలిపారు. ఈ కమాండ్ కంట్రోల్ డిఆర్ఓ ఆధ్వర్యంలో పనిచేస్తుందని ఆయన తెలిపారు.కంట్రోల్ రూమ్‌లో ప్రతి శాఖకు సంబంధించి ఒక ప్రతినిధి ఉండాలన్నారు.ఈ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రెండు టీవీలను ఏర్పాటు చేసి న్యూస్ చానల్స్‌లో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేసి సమస్యల సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్,జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,పిజిఆర్ఎస్ నోడల్ అధికారి నాగిరెడ్డి,కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జున రావు,పిజిఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నందీశ్వర అవార్డు అందుకున్న నటరాజు

విశాలాంధ్ర - వేటపాలెం : స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళన కార్యక్రమం విజయవాడలో ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా మండలంలోని పాత చీరాల గ్రామానికి చెందిన నాదస్వరసంగీత విద్వాంసులు చావలి వెంకట నటరాజు సంగీత కళ నందీశ్వర అవార్డును సినీ నటులు శుభలేఖ సుధాకర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ కార్యక్రమాన్ని శ్రీవాగ్దేవి వాద్య సంగీత కళ నృత్య సంస్కృతి సంస్థ వారు ఏర్పాటు చేశారు.నటరాజు మాట్లాడుతూ తన జీవితంలో ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్నానని,ఈ అవార్డు అందుకోవటం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు.గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఉగాది పురస్కార అవార్డును కూడా అందుకోవటం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు.తన జీవితం సంగీత సాధన ద్వారా ఎందరికో ఆదర్శప్రాయంగా నిలవాలన్నదే తన జీవిత లక్ష్యం అని అభివర్ణించారు.నటరాజును బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్‌రావు,క్షీరపురి రోటరీ సీనియర్ సభ్యులు ఆర్వి రమణ,ప్రముఖ లాయర్ బండారుపల్లి హేమంత్ కుమార్ అభినందించారు.

యానాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - చీరాల : పేదరికాన్ని పెంచకుండా అర్హత కలిగిన యానాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆల్ ఇండియా బిఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు కాటి మార్కు అన్నారు.సోమవారం చీరాల ఆర్డీఓ కార్యాలయంలో యానాదులకు గాంధీ నగర్‌లో ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐబిఎస్పి ఆధ్వర్యంలో ఆర్డీఓ చంద్ర శేఖర్‌నాయుడుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్పి బాపట్ల జిల్లా అధ్యక్షులు కాటి మార్కు మాట్లాడుతూ చీరాల మునిసిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్‌లో నివసించే యానాదులకు ఇళ్ల స్థలాలు లేవని,నేటికీ పేదరికంతో దయనీయంగా జీవిస్తున్నారన్నారు.సమస్యను విన్న ఆర్డీఓ చంద్ర శేఖర్‌నాయుడు యానాదులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని,అర్హత కలిగిన వారి జాబితాను తయారు చేయాలని కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ ఏఐబిఎస్పీ అధ్యక్షులు గొర్రె పార్టీ రవికుమార్,జిల్లా ఇంచార్జి ఎస్.భగత్,చీరాల అభివృద్ధి సాధన సమితి నాయకులు శీలం రవి, ఊటుకూరి వెంకటేశ్వర్లు,గాంధీనగర్ యానాది సంఘాల నాయకులు టి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గ్రామ రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బందితో సమన్వయపరచుకొని సెప్టెంబర్ 30వ తేదీ కల్లా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయాలని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు.సోమవారం ఆమె మండల వ్యవసాయ అధికారి మొహమ్మద్ ఫరూక్,రెవెన్యూ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగు విస్తీర్ణం మండలం మొత్తం మీద 11 ఎకరాలకు మాత్రమే జరిగిందని పూర్తి సాగు విస్తీర్ణానికి వీఆర్వోలు,వ్యవసాయ అధికారులు కలిసి మొత్తం పంట నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు బీడీ రామకృష్ణ,ప్రియాంక,తూము ప్రేమ్ కుమార్,గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

త్వరగా అర్జీలను పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : మానవీయ కోణంతో వ్యవహరిస్తూ అర్జీలను చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి,సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.సుమారు 80 సంవత్సరాల వయస్సు కలిగిన భట్టిప్రోలుకు చెందిన మాజీ ఆర్మీ ఉద్యోగి బత్తుల సుబ్బారావు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చాడు.అతడు నడవలేక ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గురించి సిబ్బంది ద్వారా జిల్లా ఎస్పీ తెలుసుకున్నారు.వెంటనే స్వయంగా వృద్ధుడి వద్దకు వెళ్లి అతడితో ఆప్యాయంగా మాట్లాడి అతడి సమస్యను గురించి అడిగి తెలుసుకున్నారు.మానవీయత కోణంలో వ్యవహరిస్తూ వృద్ధుని సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, కుటుంబ సమస్యలు,ఆర్థిక లావాదేవీల మోసాలు పలు సమస్యల పరిష్కారం కోసం 65 మంది పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీలు సమర్పించారు. సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్,పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ యు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రావిలంక వాసులను తరలింపుకు ముందస్తు చర్యలు

విశాలాంధ్ర-కొల్లూరు : కృష్ణా నదికి వరద తీవ్రత పెరగనున్న హెచ్చరికలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. సోమవారం కొల్లూరు మండల పరిధిలోని పోతార్లంక శివారు రావిలంక వాసులను తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు, ఎస్ఐ జానకి అమరవర్ధన్‌లు అప్రమత్తం చేశారు. నది మధ్యలోని రావిలంకలో నివసిస్తున్న 15 కుటుంబాలు తక్షణం పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ఆదేశించారు. కృష్ణా నదికి వరద తీవ్రత పెరగనుండటంతో రావిలంకలో నివసించడం శ్రేయస్కరం కాదని హెచ్చరించారు. అయితే తమ వద్ద అందుబాటులో ఉన్న బోట్ల సాయంతో కృష్ణా జిల్లా నడకుదురు ప్రాంతానికి తరలివెళతామని అక్కడి నివాసితులు తెలపడంతో అధికారులు వెంటనే వెళ్లాలని సూచించారు. వారితోపాటు పశువులను బోట్లలో తరలించడం సాధ్యపడక పోవడంతో పశువులు, జీవాలను తరలించడానికి మంగళవారం అధిక సామర్థ్యం ఉన్న పడవలను సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు.

భక్తులతో పోటెత్తిన బండ్లమ్మ ఆలయం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీభగలాముఖి అమ్మవారి ఆలయంలో 80వ అమావాస్య, మహాలయ అమావాస్య సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి భక్తకోటి అశేషంగా తరలిరావడంతో చందోలు గ్రామం యావత్తు భక్తులతో నిండిపోయింది.దాదాపుగా రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల దూరం వివిధ వాహనాలతో ట్రాఫిక్ స్తంభించుకోగా చందోలు పోలీసు వారు బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సర్వీసు చేశారు.సోమవారం అమ్మవారికి నాగ కన్య మానసాదేవిగా అలంకారం జరిపించి విశేష పూజా కార్యక్రమాలు చేసి హోమ కార్యక్రమాలను తెనాలికి చెందిన పండితుల చేత ప్రారంభం చేయించారు. ఈ కార్యక్రమంలో అతిథు లుగా గుంటూరు జిల్లా జడ్జి కళ్యాణ చక్రవర్తి, హైకోర్టుకి సంబంధించి భవాని,విజయ డైరీ చైర్మన్ పోలీస్ అధికారులు,దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.బాపట్లకు చెందిన లక్ష్మీ శ్రీనివాస భక్త బృందం తరపున దాదాపుగా 30 మంది వాలంటీర్లు వచ్చి భక్తులకి కావలసిన అన్ని రకాల సేవలు అందించారు. మన్నం నాగ వెంకట శ్రీకర్ మదిలీ పట్నం వారు భక్తకోటికి ప్రసాద ఉభయ దాతలుగా వ్యవహరించారని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహామూర్తి తెలిపారు.

ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛత హీ సేవా

విశాలాంధ్ర - రేపల్లె : స్థానిక ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి క్యాడెట్స్,ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో గల ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ పరసరాలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కలను,ముళ్ళ పొదలను తొలగించి శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య పాల్గొని మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడెట్లు ఇలాంటి స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొనటం ఒక విధంగా దేశ సేవ లాంటిదే అని కొనియాడారు.ఎన్‌సిసి అధికారి కె.బాలాగురవయ్య మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమం క్యాడట్లలో సేవా భావాన్ని నింపుతుందని పేర్కొన్నారు.ఎన్‌సిసి జూనియర్ అండర్ ఆఫీసర్ ఎన్.హేమంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమకి ఎంతో సంతోషం కలిగించిందని, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలలో పాల్గొంటామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి హెడ్ నర్స్ జాన్సీ లక్ష్మీ,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.